"శ్రీమద్భగవద్గీత" – కార్యక్రమం ముగింపులో ... అన్నమాచార్య సంకీర్తన – 25.10.2020

01. పల్లవి : ఈడగు పెండ్లి ఇద్దరి జేసేము !
చేడెలాల ఇది చెప్పరుగా !! !! ఈడగు !!

02. చరణం : పచ్చిక బయళ్ళ పడతి యాడగా !
ముచ్చక కృష్ణుడు మోహించి !
వెచ్చపు పూదండ వేసి వచ్చెనట !
గచ్చుల నాతని కానరుగా !! !! ఈడగు !!

03. చరణం : ముత్తెపు ముంగిట ముదిత నడువగా !
ఉత్తముడే చెలి పురమునను !
చిత్తరువు వ్రాసి చెలగివచ్చె నొళ - !
జొత్తుమాని ఇటు చూపరుగా !! !! ఈడగు !!

04. చరణం : కొత్త చవికలో కొమ్మ నిలిచితే !
పొత్తున తలబాలు వోసెనట !
ఇత్తల శ్రీ వేంకటేశుడు నవ్వుచు !
హత్తి సతిగూడె నని పాడరుగా !! !! ఈడగు !!

- - -